కింగ్ డమ్ ఆఫ్ బహ్రైన్ చక్రవర్తి హిస్ మేజేస్టి కింగ్ హమద్ బిన్ ఈసా అల్ ఖలీఫా భారత్ పర్యటన (18-20 ఫిబ్రవరి, 2014)

ఫిబ్రవరి 14, 2014

గౌరవనీయులైన భారత రాష్ట్రపతి, శ్రీ ప్రణబ్ ముఖర్జీ, ఆహ్వానము మేరకు, కింగ్ డమ్ ఆఫ్ బహ్రైన్ చక్రవర్తి హిస్ మేజేస్టి కింగ్ హమద్ బిన్ ఈసా అల్ ఖలీఫా భారత గణతంత్ర రాజ్యమును 18-20 ఫిబ్రవరి, 2014 లలో సందర్శించనున్నారు.

ఈ పర్యటన లో, హిస్ మేజేస్టి కింగ్ హమద్ బిన్ ఈసా అల్ ఖలీఫా గౌ. రాష్ట్రపతిని మరియు ఉపరాష్ట్రపతి ని కలుస్తారు ఇంకా గౌ. ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ తో ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై డెలిగేషన్ స్థాయి చర్చలు జరుపుతారు.

భారత్ మరియు బహ్రైన్ ల మధ్య పరస్పర ఆసక్తి , నమ్మకము మరియు ఇరు ప్రజల మధ్య ప్రత్యేకమైన బంధము తో కూడిన దగ్గరి స్నేహ సంబంధాలు వున్నవి. భారత్ కు బహ్రైన్ చాలా ముఖ్యమైన వ్యాపార భాగస్వామి, 2012-13 లో ఆయిల్ మినహా ద్వైపాక్షిక వ్యాపారము యూఎస్ డా. 1.3 బిలియన్ దాటినది. 3,50,000 లకు పైగా భారతీయులు బహ్రైన్ లో పనిచేస్తు బహ్రైన్ అభివృద్ధికి పాటు పడుతున్నారు. బహ్రైన్ అభివృద్ధికి తోడ్పడుతున్న వారి కృషి రెండు దేశాల ద్వైపాక్షిక బంధానికి మూల స్తంభము. ప్రస్తుత పర్యటన ఇరు దేశాల సంబంధాలకు మరింత వూతము ఇస్తుందని ఆశిస్తున్నారు.

7 మిలియన్ల భారతీయులు నివశిస్తున్న గల్ఫ్ మరియు మిడిల్ ఈస్ట్ ప్రాంతము భారత్ కు చాలా ముఖ్యమైన ప్రదేశము. ఈ ప్రాంతము నుంచి దగ్గర దగ్గరగా 2/3 వంతు భారత్ కు కావలసిన క్రూడ్ ఆయిల్ వస్తుంది మరియు 26% భారత అంతర్జాతీయ వ్యాపారము ఈ ప్రదేశము లోనే అవుతుంది.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 14, 2014